

జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వంగలపూడి అనిత



విజయనగరం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను పొరుగున ఉన్న శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇన్‌చార్జి మంత్రులను నియమించడం ఇదే మొదటిసారి. ఇకపై వీరి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమీక్షలు జరుగనున్నాయి.



భక్తులను ఆశీర్వదిస్తున్న అమ్మవారి ప్రతిరూపమైన ఆలయ పూజారి వెంకటరావు



కోట బురుజుపైనుంచి సిరిమానును తిలకిస్తున్న పూసపాటి వంశీయులు అశోక్‌గజపతిరాజు, కుమార్తె అదితి.. ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న మంత్రి శ్రీనివాస్ దంపతులు



సిరిమాను ఊరేగింపును వీక్షిస్తున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ అంబేద్కర్

అంబరాన సిరిమాను సంబరం

- నిర్దేశించిన సమయానికే ఊరేగింపు ప్రారంభం
- అధిక సంఖ్యలో భక్తులు రాక

పైడితల్లి సిరిమాను సంబరం అంబరాన్ని తాకింది. లక్షలాదిమంది భక్తుల జయజయధ్వానాల నడుమ ముందుకు సాగింది. నిర్దేశించిన సమయానికే ఊరేగింపు మొదలైంది. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు చదురుగుడి వద్ద కదిలింది. మూడు లాంతర్లు నుంచి ఎటుచూసినా భక్తజనసంద్రమైంది. అమ్మవారి పరివారం పాలధార, బెస్తావారి వల, అంజలి రథం ముందుకు కదలగా సిరిమాను అదే దారిలో నడిచింది. సిరిమానును అధిరోహించిన బంటుపల్లి వెంకటరావు అమ్మవారి ప్రతిరూపంగా భక్తజనాన్ని ఆశీర్వదించారు. దాదాపు రెండు గంటల పాటు సిరిమాను మూడు పర్యాయాలు కోట శక్తికి నమస్కరించి తిరిగి వచ్చింది. సాయంత్రం 5.20 గంటలకు సిరిమాను ఊరేగింపు ముగిసింది. కోట బురుజుపైనుంచి పూసపాటి వంశీయులైన అశోక్ గజపతిరాజు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు సంబరాన్ని వీక్షించారు.

6

వేడుకగా రాజాం గ్రామదేవతల ఉత్సవాలు

- నెలరోజుల ఉత్సవాలకు ముగింపు నేడు

రాజాంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న గ్రామదేవతలు బంగారమ్మ తల్లి, బురదలపోలమ్మ తల్లి, బావిరేతమ్మతల్లి ఉత్సవాలు ముగింపుదశకు చేరకున్నాయి. ఇప్పటికే ఘటాల అనుపు ఉత్సవాలు పూర్తయ్యాయి. మంగళవారం ఉదయం కుమ్మరివీధిలోని ఘటాలయం వద్ద ప్రత్యేక పూజలు ప్రారంభమైన అనంతరం ఆఖరి అనుపు ఘటం బురదలపోలమ్మ తల్లి తిరువీధి మొదలైంది. ఎనిమిది గంటలు ఆలస్యంగా కొనసాగుతోంది. బుధవారం రాత్రి వరకూ తిరువీధి కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

- రాజాం రూరల్ (ఆంధ్రజ్యోతి)

8



గుర్లలో డయేరియా


- 50 మందికి వాంతులు, విరేచనాలు
- అతిసార లక్షణాలతో నలుగురి మృతి
- కలుషిత నీరు తాగడమే కారణమా?

గుర్ల, అక్టోబరు15(ఆంధ్రజ్యోతి): గుర్ల గ్రామంలో రెండు రోజుల నుంచి డయేరియా విజృంభించింది. సుమారు 50 మంది వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారు. వీరిలో నలుగురు మృతిచెందడంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఆదివారం సాయంత్రం వివిధ కారణాలతో సారిక పెంటయ్య, పెంటమ్మ, రామయమ్మ, సీతమ్మలు ప్రాణాలు కోల్పోయారు. ఎందుకిలా జరిగిందో అర్థం కాక ప్రజలు అయోమయంలో పడ్డారు. వెంటనే ప్రాథమిక విచారణ జరిపి పూర్తి సమాచారం తెలియజేస్తామని డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కరరావు తెలిపారు. బాధితులు నెలిమర్ల, విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. పారిశుధ్యం సక్రమంగా లేకపోవడంతో పాటు పండగ రోజుల్లో చికెన్, మటన్ వంటివి తినడం వల్ల కాని, కలుషితమైన నీరు తాగడం వల్ల కాని ఈ సమస్యలు వచ్చి ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహించి దగ్గర్లో ఉన్న పీహెచ్‌సీకి రోగులను తరలిస్తున్నారు. ఈ విషయంపై పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ చెన్నైని వివరణ కోరగా గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కళావెంకటరావు గ్రామానికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు.



వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న రోగులు

సుద్దముక్కా ఇవ్వలే



- వైసీపీ పాలనలో పాఠశాల నిర్వహణ గాలికి..
- అమ్మఒడిలో రూ.2 వేలు కోత
- చాక్‌పీస్, స్టేషనరీ ఇవ్వని జగన్ సర్కారు
- హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులే సర్దుబాటు
- కూటమి ప్రభుత్వంపైనే వారి ఆశలు

6

కరెంట్ చార్జీలకు చెక్



- సౌర వెలుగులతో పాటు కాసులు
- విద్యుత్ భారం తగ్గించుకోవచ్చు..
- సూర్యఘర్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్‌శాఖ

6

జగన్ విమర్శలు సిగ్గుచేటు

మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు



మాట్లాడుతున్న కిమిడి కళావెంకటరావు

ప్రజలతో ఛీత్కారానికి గురైన జగన్.. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బొబ్బిలి పట్టణంలో మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. మద్యం విధానంపై మాజీ సీఎం జగన్.. టీడీపీని విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. మద్యం వ్యాపారాన్ని మొత్తం జగన్ తన గుత్తగా చేసుకొని... నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు.

7

అక్కడకు ఎవరెవరు వెళ్లారో?

- చానా ముదురు శీర్షికన ప్రధాన సంచికలో వచ్చిన కథనంపై జిల్లాలో చర్చ
- అక్కడి మీటింగ్‌కు పలువురు హాజరు
- నోరు మెదపని రాతి క్వారీ లీజుదారులు, వ్యాపారులు

శృంగవరపుకోట, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఎవరీ చానా ముదురు..? ఆయన ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన సమావేశానికి వెళ్లిన వారెవరు? అక్కడేం జరిగింది? ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న చర్చ ఇది. సోమవారం ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో చాలా ముదురు శీర్షికతో ప్రచురితమైన కథనం జిల్లాలోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. విజయవాడలోని ఓ హోటల్‌లో ఇటీవల నిర్వహించిన సమావేశంలో జిల్లాకు చెందిన మైనింగ్ అధికారులు, లీజుదారులు, వ్యాపారులు ఉన్నట్లు తెలిసిందన్న వార్తను చదివినవారంతా అసలేం జరిగి ఉంటుందని చర్చించుకుంటున్నారు. ఆ చానా ముదురు లాబీయింగ్‌లో చేరిన మైనింగ్ అధికారుల వివరాలను తెలుసుకోనే ప్రయత్నాలు చేస్తున్నారు.

మూడురోజులుగా జిల్లా కేంద్రంలో పైడితల్లి ఉత్సవాలు జరుగుతున్నాయి. రాజవంశీకులకు చెందిన పండగ కావడం, జిల్లా పండగగా ప్రభుత్వం గుర్తించడంతో జిల్లా వాసులంతా ఈ ఆనందంలో గడుపుతున్న సమయంలోనూ సామాన్య ప్రజలతో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ వర్గాల్లోనూ చానా ముదురు కథనం చర్చనీయాంశమైంది.

సాధారణంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ప్రజాప్రతినిధులను రాతి క్వారీ లీజుదారులు, వ్యాపారులు మచ్చిక చేసుకుంటారు. అయితే ప్రస్తుత కూటమి ప్రజా ప్రతినిధులను వీరెవ్వరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. జిల్లాలో ఎన్నికైన పలువురు శాసన సభ్యులు వీరికి కబురు పెట్టినా రానట్లు తెలిసింది. తాము పిలిస్తే రాని లీజుదారులు ఎవరో, ఎక్కడివాడో అపధికారకంగా పిలిచేస్తే ఎలా వెళ్లారంటూ జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు లోలోన మండిపోతున్నట్లు సమాచారం. అయితే ఈ విషయంలో రాతి క్వారీ లీజుదారులు, వ్యాపారులు నోరు మెదపడం లేదు. తామెక్కడకీ వెళ్లలేదంటూ బుకాయిస్తున్నారు. అతనెవరో, సమావేశమెంటో తెలియదన్నట్లుగా మాట్లాడుతున్నారు. సీనరేజీ బిల్లుల విషయం తేల్చుకొనేందుకు జూలై నెలలో విజయవాడ వెళ్లామంటూ మాట దాటేస్తున్నారు.

జిల్లాలో విశాఖ జిల్లాకు చెందిన వారు అధికంగా రాతి క్వారీలను లీజుకు తీసుకోని వ్యాపారాలు చేస్తున్నారు. విజయవాడ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన వారు కూడా జిల్లాలోని రాతి క్వారీల్లో తిష్టవేసారు. వీరిలో అత్యధికులు అధికారికంగా తీసుకున్న లీజు అనుమతులకు మించి రాతి తవ్వకాలను జరుపుతున్న విషయం బహిరంగ రహస్యమే. కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ అనుమతులు ఇవ్వకపోయినా తవ్వకాలను ఆపరు. నిబంధనలను తుంగలో తొక్కిపెట్టి వ్యాపారాలు జరుపుకొనేందుకు అధికారంలో వున్న పార్టీల అండ పొందడం పరిపాటి. వ్యాపారాలు చేసుకుంటున్న ప్రజా ప్రతినిధులకు అనుకూలంగా మసులుకుంటారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పరిస్థితులు మారాయి. అధినేత కుటుంబ సభ్యుల చేతిల్లోకి మైనింగ్ వెళ్లింది. స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియకుండా వారే ఏర్పాటు చేసుకున్న ఏజెంట్ల ద్వారా పనులు కానిచ్చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా ఇదే బాట అనుసరిస్తున్నట్లుంది. అధినేతల పేరు చెప్పుకొని కొంత మంది ఈ విధమైన దందాలు చేస్తున్నట్లు ప్రజాప్రతినిధుల దృష్టికి కూడా వెళ్లింది. దీనిపై వారు కాస్త నొచ్చుకుంటున్నారు.

- తెలుగుదేశం పార్టీలో గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడని నాయకులు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యనేతల పేర్లు వాడేసుకుంటుండడంపై విస్తుబోతున్నారు. జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరు వాడుకొని కాకినాడలో ఓ ఉద్యోగి హల్‌చల్ చేశారు. ఆ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేసినట్లే ఈ చానా మదురుపైనా చర్యలకు ఆదేశించకుంటే పార్టీకి చెడ్డపేరు తప్పదని టీడీపీ నేతలు భావిస్తున్నారు.



SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండీ,చెన్నై-600032. నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్ 2),భవనం సంఖ్య 02,బిరం క్యూ పార్క్ జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయుడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

AUCTION DATE 22.10.2024,SHRIRAM FINANCE LTD,D.no 8-12-5,2ND FLOOR,PSN ESTATE ,LOWER TANK BUND ROAD,VIZIANAGARAM -535003

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
VZGRMPJ2404260002	KRISHNA VADDAPALLI	RAYAGPJ2404030009	D GUNDUAMMA
VZGRMPJ2404050002	KRISHNA VADDAPALLI	RAYAGPJ2404110004	SURENDRA GAMANGO
VZGRMPJ2404290005	KRISHNA VADDAPALLI	RAYAGPJ2309280003	DEBI HIMIRIKA
VZGRMPJ2404270001	SYAMALA DEVARAPALLI	GJPNMPJ2404300003	SATYANARAYANA UNDRALA
VZGRMPJ2404240004	VARALAKSHMI BURLI	GJPNMPJ2401190003	SREERAMULU ARLE
VZGRMPJ2404270006	RAHUL VARMA	GJPNMPJ2404220002	PALLA SATISH

AUCTION DATE 22.10.2024,SHRIRAM FINANCE LTD,D.NO 5-162,1ST FLOOR,MAIN ROAD,CHEEPURUPALLI,VIZIANAGARAM 535128

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
GCHPLPJ2404270001	ESWARA RAO MEESALA	GCHPLPJ2404160001	AVALA HARIBABU
GCHPLPJ2404100008	RAMA KRISHNA VALLE	GCHPLPJ2404180001	SATYANARAYANA SAVU

AUCTION DATE 23.10.2024,SHRIRAM FINANCE LTD,ZONAL OFFICE,D.NO 4000A/47,FIRST FLOOR,SARASWATHI COMPLEX,BAKARSAHEB PETA,SRIKAKULAM-532001.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
RAJAMPJ2404020001	USHA AKKENA		

AUCTION DATE 24.10.2024,AUCTION PLACE:SHRIRAM FINANCE LTD,ZONAL OFFICE,D.NO-14-1-2/B,GROUND FLOOR,NOWROJI ROAD,MAHARANI PETA,VISAKHAPATNAM - 530002

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
KVLSAPJ2404030005	RAMALAXMI JERRI	KVLSAPJ2404080011	GORRIPATI SANNI BABU
KVLSAPJ2404020001	PULIBANTI ESWARARAO	KVLSAPJ2404300008	PEDIREDLA APPALAPATHRUDU

క్రింద ఉదహరించిన చిరునామా వద్ద వేలం వేయడం జరుగుతుంది: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్. D.NO-4000A/47,1వ అంతస్తు,సరస్వతి కాంప్లెక్స్,బాకర్‌సాహెబ్ పేట. శ్రీకాకుళం -532001. డి.నం. 14-1-1/బి, 2 వ అంతస్తు, నౌరోజీరోడ్, మహారాణిపేట, విశాఖపట్నం-2 వేలం సమయం:11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ పి.రవి కిరణ్,శ్రీ ఎ.జగదీష్ ను సంప్రదించవచ్చు. సమయాభావములో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 15.10.2024
స్థలం:శ్రీకాకుళం

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



పులి వేషాల సందడి



సిరిమానోత్సవానికి తరలివచ్చిన భక్తులు

- అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం
- నిర్దేశించిన సమయానికే ప్రారంభం
- ఊహించినదాని కంటే అధిక సంఖ్యలో భక్తుల రాక

సిరిమాను పండుగ.. మది నిండుగ

విజయనగరం(ఆంధ్రజ్యోతి)/ విజయనగరం రూరల్/క్రైం/ రింగురోడ్డు/ టౌన్/ కలెక్టరేట్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి):

విజయనగరం ఇలవేల్పు, చల్లని చూపుల తల్లి పైడితల్లమ్మ సిరిమాను ఉత్సవం అంబరాన్ని తాకింది. అశేష జనవాహిని పైడిమాంబ నామస్మరణ మధ్య మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు చదురుగుడి వద్ద సిరిమాను కదిలింది. మూడు లాంతర్లు నుంచి అంబటి సత్రం జంక్షన్, మూడు లాంతర్లు నుంచి గంటస్తంభం, మూడు లాంతర్లు నుంచి కోట జంక్షన్ ఇలా నలుచెరుగులా భక్తజనసంద్రమైంది. మధ్యాహ్నం 3.30 గంటలకు అమ్మవారి పరివారం పాలధార, బెస్తావారి వల, అంజలి రథం ముందుకు కదలగా సిరిమాను అదే దారిలో నడిచింది. సిరిమానును అధిరోహించిన బంటుపల్లి వెంకటరావు అమ్మవారి ప్రతిరూపంగా భక్తజనాన్ని ఆశీర్వదించారు. ఆ సమయంలో జై పైడిమాంబ అంటూ భక్తులు అరటిపండ్లను విసిరారు. దాదాపు రెండు గంటల పాటు సిరిమాను మూడు పర్యాయాలు కోట శక్తికి నమస్కరించి తిరిగి వచ్చింది. 5.20 గంటలకు సిరిమాను ఊరేగింపు ముగిసింది.

కోట బురుజుపైనుంచి పూసపాటి వంశీయులైన అశోక్ గజపతిరాజు, సునీలా గజపతిరాజు, సునీతా గజపతిరాజు, వైరిచర్ల ప్రదీప్‌కుమార్ దేవ్, అదితి గజపతిరాజుతో పాటు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విశాఖ ఎంపీ భరత్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఆనందగజపతిరాజు సతీమణి సుధాగజపతిరాజు, కుమార్తె ఊర్మిళ గజపతిరాజు, దేవదాయశాఖాధికారులు సిరిమానోత్సవాన్ని తిలకించారు. డీసీసీబీ కార్యాలయం నుంచి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, కుమారుడు సందీప్ తదితరులు తిలకించారు.

● పూజారి బంటుపల్లి వెంకటరావు మధ్యాహ్నం 12.15 గంటల సమయంలో హుకుంపేట నుంచి ఉల్లివీధి, కన్యకాపరమేశ్వరి ఆలయం, గంటస్తంభం మీదుగా మూడు లాంతర్ల వద్దనున్న చదురుగుడికి చేరుకున్నారు. సిరిమాను రథం కూడా హుకుంపేట నుంచి బయలుదేరి వచ్చింది.

అమ్మవారి పరివారంగా భావించే అంజలి రథం, బెస్తావారి వల, పాలధార వంటివి కూడా నిర్దేశించిన సమయానికే చదురుగుడికి చేరుకున్నాయి.

పోటెత్తిన భక్తజనం

సిరిమానోత్సవానికి ఊహించని సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తొలేళ్ల రోజు అర్ధరాత్రి వరకూ ఉత్సవంలో పాల్గొన్న భక్తులు మంగళవారం జరిగే సిరిమానోత్సవంలో భారీగా పాల్గొన్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ సిరిమాను రూపంలో వచ్చే పైడిమాంబను దర్శించుకునేందుకు ఉవ్విళ్లూరారు. కలెక్టర్ అంబేడ్కర్, ఎస్పీ వకుల్‌జిందాల్ ఉత్సవాన్ని ప్రణాళికతో ముందుకు నడిపించారు. సిరిమానోత్సవం రాష్ట్ర పండుగగా గుర్తించిన నేపథ్యంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో చదురుగుడికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

తొలిసారి కోటలోకి భక్తులు..

పైడిమాంబ సిరిమానోత్సవాన్ని పూసపాటి వంశీయులు కోట బురుజు పైనుంచి వీక్షించడం ఆనవాయితీగా వస్తోంది. తొలిసారిగా భారీ ఎత్తున సామాన్యభక్తులు సైతం కోట బురుజుపైకి ఎక్కి సిరిమాను ఊరేగింపును వీక్షించారు.



సిరిమానోత్సవాన్ని వీక్షిస్తున్న విశాఖ ఎంపీ శ్రీభరత్



అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకువెళ్తున్న మంత్రి సంధ్యారాణి



అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే రఘురామక్రిష్ణంరాజు



సిరిమాను సంబరాన్ని తిలకిస్తున్న బొత్స కుటుంబసభ్యులు

నిర్ణీత సమయానికే...

● కదిలిన సిరిమాను

విజయనగరం/ కలెక్టరేట్/ రింగురోడ్డు/ క్రైం/టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈ సారి సిరిమాను సంబరాన్ని నిర్ణీత సమయంకే అధికారులు ప్రారంభించారు. గతంలో చోటు చేసుకున్న లోపాలను దృష్టిలో పెట్టు కుని జాగ్రత్తలు తీసుకుని ముం దుగా సిరిమానోత్సవం కార్యక్ర మం అధికారులు మొదలు పెట్టారు. ముందుగా హుకుం పేట నుంచి సిరిమానును ఆలయం వద్దకు తీసుకుని వచ్చారు. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యరాణి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ సేతుమాధవన్, అడిషనల్ ఎస్పీ సౌమ్యలత, ఆర్‌డీవో దాట్ల కీర్తి దగ్గర ఉండి మధ్యాహ్న 3.30 గంటల సమయంలో సిరిమానును రథాన్ని ప్రారంభించారు. ఆలయం వద్ద నుంచి కోట వరకూ మూడుసార్లు ఊరేగించారు. సాయంత్రం 4.20 సమయంలో సిరిమానోత్సవం ముగిసింది. వెలుతురు ఉండడంతో భక్తులు కనులారా అమ్మవారిని దర్శించుకున్నారు.

గంట వరకూ తెరవని బారికేడ్లు

సిరిమానోత్సవం ముగిసిన గంట వరకూ కోట వద్ద బారికేడ్లు తెరవకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. జనంతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు అవస్థలు పడ్డారు. బయటకు రావడానికి గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో పోలీసుల తీరుపై ఆసహనం వ్యక్తం చేశారు.

ఆంక్షలతో అవస్థలు..

పైడితల్లమ్మ సిరిమానోత్సవం కార్యక్రమానికి జిల్లా వాసులతో పాటు ఇతర రాష్ట్రాలు, పక్క జిల్లాల నుంచి వేలాదిగా వచ్చిన భక్తులు అడుగడుగునా పోలీసుల అంక్షలతో అవస్థలు పడాల్సి వచ్చింది. మంగళవారం ఉదయం నుంచి పట్టణంలో వాహనాలను ఎక్కడిక్కడే నిలిపివేయడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. చాలా దూరంలో వాహనాలు పార్కింగ్ చేసి ఆలయం వద్దకు నడవాల్సి వచ్చింది. చివరికి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ వద్ద నుంచి పత్రికా ప్రతినిధులను ఆలయం వద్దకు పంపించడానికి పోలీసులు ఇబ్బంది పెట్టారు.

జనంలో చిక్కుకున్న బొత్స కుటుంబీకులు

మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ కుటుంబీకులు సిరిమానోత్సవాన్ని తిలకించడానికి డీసీసీబీకి మధ్యాహ్నం 3.23 గంటల సమయంలో తమ ఇంటి నుంచి అమ్మవారి ఆలయం వెనుక మార్గం ద్వారా వచ్చారు. దీంతో బారికేడ్లు తీయడానికి పోలీసులు తంటాలు పడాల్సి వచ్చింది. అదే సమయంలో బొత్స కుటుంబీకులు జనాల మధ్యలో చిక్కుకున్నారు. అతి కష్టం మీద వారిని పోలీసులు బారికేడ్లు దాటించాల్సి వచ్చింది.

పైడిమాంబను దర్శించుకున్న ప్రముఖులు..

విజయనగరం రూరల్/ క్రైం/ కలెక్టరేట్/ రింగురోడ్డు/ టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): సిరులతల్లి పైడిమాంబ సిరిమానోత్సవం సందర్భంగా మంగళవారం అమ్మవారిని పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు దర్శించుకున్నారు. కేంద్ర మాజీ మంత్రి, ఆలయ అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు కుటుంబ సమేతంగా అమ్మవారికి పూజలు చేశారు. రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, సంధ్యారాణి, శాసన మండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి, అదితి గజపతిరాజు, లోకం మాధవి, రఘురామకృష్ణంరాజు, విజయ చంద్ర, ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు), జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ చక్రవర్తి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు, విజయనగరం, పార్వతీపురం-మన్యం జిల్లా కలెక్టర్లు అంబేద్కర్, శ్యామ్‌ప్రసాద్, అగ్నిమాపక శాఖ డీజీ మాదిరెడ్డి ప్రతాప్, మాజీ ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, శంబంగి వెంకట చినప్పలనాయుడులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.

సుద్దముక్కా ఇవ్వలే

- వైసీపీ పాలనలో పాఠశాల నిర్వహణ గాలికి..
- అమ్మఒడిలో మాత్రం రూ.2 వేలు కోత
- చాక్‌పీస్, స్టేషనరీ ఇవ్వని జగన్ సర్కారు
- హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులే సర్దుబాటు
- కూటమి ప్రభుత్వంపైనే వారి ఆశలు

రాజాం, అక్టోబరు 15, (ఆంధ్రజ్యోతి): ఇల్లు గడవాలంటే ఎన్నో ప్రణాళికలు వేసుకోవాలి. రోజు, నెలవారీ ఖర్చులకు కొంత మొత్తాన్ని కేటాయించు కోవాలి. అలాంటిది లక్షలాది మంది విద్యార్థులు చదువుకునే పాఠశాలల విషయంలో ఏ స్థాయిలో ఆర్థిక ప్రణాళిక ఉండాలో తెలి యంది కాదు. ఏమాత్రం నిర్వహణ లోపాలు వెలుగుచూస్తే అది అంతిమంగా పిల్లల విద్యాబోధనపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. గత ఐదేళ్లలో జగన్ సర్కారులో జరిగింది అదే. కనీసం సుద్దముక్కలు, బ్లాక్ బోర్డు తుడిచేందుకు డస్టర్లు కూడా అందించలేదు. దీంతో అతి కష్టమ్మీద పాఠశాలల నిర్వహణ సాగినట్టు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు.

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 1,801 ఉన్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 1316, ప్రాథమికోన్నత పాఠశాలలు 184, ఉన్నత పాఠశాలలు 301 ఉన్నాయి. మొత్తం ప్రభుత్వ విద్యార్థుల సంఖ్య 1,13,424 మంది. ఇందులో ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు 46,965 మంది, ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులు 66,459 మంది ఉన్నారు. దాదాపు లక్షా 15 వేల మంది చదువుతున్న పాఠశాలల నిర్వహణ విషయంలో జగన్ సర్కారు ఉదాసీనంగా వ్యవహరించింది. అమ్మఒడి రూపంలో అందించే మొత్తంలో ప్రతి విద్యార్థి నుంచి రూ.2 వేలు చొప్పున కోత విధించింది. వాటిని పాఠశాల నిర్వహణకు ఖర్చు పెడతామని చెప్పుకొచ్చింది. కానీ గత ఐదేళ్లలో సుద్ద ముక్కలు, బ్లాక్ బోర్డులు తుడిచే డస్టర్లు, స్టేషనరీకి సక్రమంగా చెల్లింపులు చేయలేదు. దీంతో ప్రధానోపాధ్యాయులే భరించుకోవాల్సి వచ్చింది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే చందాలుగా వేసుకుని వాటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి దాపురించింది.

ఏడాదికి రూ.లక్షకు పైగా..

1500 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో చిన్న చిన్న నిర్వహణ ఖర్చులే ఏడాదికి రూ.లక్షకు దాటుతుందని హెచ్‌ఎంలు చెబుతున్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. తొలినాళ్లలో పాఠశాల నిర్వహణ, స్కూల్ కాంప్లెక్స్ నిధులు ఇచ్చారు. తరువాత ముఖం చాటేశారు. చివరి రెండేళ్లు చుక్కలు చూపించారు. ఒక వేళ నిధులు విడుదల చేసినా ఏడాదిలో మూడు నెలలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఒక్క నాడు- నేడు పథకంలో భాగంగా నిధులిచ్చారే తప్ప.. మరే ఇతర నిధులు ప్రభుత్వం నుంచి రాలేదని ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో అయితే రూపాయి కూడా విడుదల కాలేదు.

విద్యుత్ చార్జీల భారం..

సాధారణంగా విద్యాబోధనకు సంబంధించి చాక్‌పీస్‌లు, స్టేషనరీ, విద్యార్థుల మార్కుల నమోదు, రిజిస్టర్లు వంటివి పాఠశాల నిర్వహణ ఖర్చుల కిందకు వస్తాయి. వీటిని వైసీపీ పాలనలో రెండేళ్ల పాటు నిలిపివేశారు. దీనికితోడు విద్యుత్ చార్జీల రూపంలో అదనపు భారం పడింది. నాడు-నేడు పనులు అయిన పాఠశాలల్లో విద్యుత్ వినియోగం అధికం. అప్పట్లో అధికార పార్టీ నేతలే కాంట్రాక్టర్లు కావడంతో పాఠశాల నుంచి విద్యుత్‌ను పనులకోసం వాడేవారు. దీంతో బిల్లులు గట్టిగానే వచ్చాయి. కానీ విద్యుత్ బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదు. దీంతో విద్యుత్ శాఖ నోటీసులు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏడాది కిందట 1801 పాఠశాలలకు సంబంధించి.. రూ.4 కోట్లు నిర్వహణ ఖర్చులు కింద చెల్లించాల్సి ఉంటుందని అధికారులు లెక్క కట్టారు. కానీ అప్పటి ప్రభుత్వం నుంచి చెల్లింపులు మాత్రం చేయలేదు. ప్రధానోపాధ్యాయులు కూటమి ప్రభుత్వంపైనే ఆశలు పెట్టుకున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం..

పాఠశాల నిర్వహణకు సంబంధించి నిధులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. ప్రభుత్వానికి నివేదికలు పంపాం. వచ్చిన వెంటనే పాఠశాల ఖాతాల్లో నిధులు జమచేస్తాం. విద్యుత్ చార్జీలకు సంబంధించి కూడా ఉన్నతాధికారులకు నివేదించాం. వారి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటాం.

-ప్రేమ్‌కుమార్, డీఈవో, విజయనగరం

సూర్య ఘర్‌తో కరెంట్ చార్జీలకు చెక్

- సౌర వెలుగులతో పాటు కాసులు
- విద్యుత్ భారం తగ్గించుకోవచ్చు..
- పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్ శాఖ


కొమరాడ, అక్టోబరు 15, (ఆంధ్రజ్యోతి): గృహ వినియోగదారులకు విద్యుత్ భారం తగ్గించేందుకు కేంద్ర సర్కారు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలులోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై చాలామందికి అవగాహన లేదు. సౌర కాంతులతో పాటు కాసులు కూడా సంపాదించొచ్చనే విషయం తెలియక పథకానికి దూరమవుతున్నారు. వాస్తవంగా ఈ పథకం ద్వారా ఇంటి పైకప్పు నుంచే విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. సొంత వినియోగం తద్వారా మిగులు కరెంటు ప్రభుత్వానికి ఇచ్చి అదనపు ఆదాయం కూడా పొందొచ్చు. సాధారణంగా ఒక ఇంటిలో విద్యుత్ వినియోగం 12 యూనిట్లు దాటితే సుమారు వెయ్యి రూపాయల వరకు బిల్లు వస్తుంది. అదే సోలార్ రూట్ ఆఫ్ ఏర్పాటు చేసుకుంటే కేవలం రూ.338 మాత్రమే ఖర్చవుతుందని అధికారులు చెబుతున్నారు. ఏడాదికి రూ.8 వేల వరకు ఆదా అవుతుందని అంచనా. సూర్య ఘర్ పథకంలో 100 చదరపు అడుగుల స్థలంలో 12 యూనిట్లు ఉత్పత్తి చేసే ఒక కిలో వాట్ సామర్థ్యం ఉన్న రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందుకు సుమారు రూ.60 వేలు ఖర్చు అయితే 50 శాతం అంటే రూ. 30 వేలు ప్రభుత్వం రాయితీగా ఇస్తుంది. మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుంచి రుణంగా కూడా పొందవచ్చు. ఈ పథకాన్ని పొందాలంటే.. గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి పీఎం సూర్య ఘర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా కూడా ఇంటి సర్వీసు నెంబరు అనుసంధానం చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

ప్రచారం చేస్తున్నాం..

సూర్య ఘర్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం.. ఇప్పటికే నెలకు వెయ్యి రూపాయలు దాటి బిల్లు వచ్చిన వినియోగదారులకు అవగాహన కల్పించి పథకం లబ్ధిని వివరిస్తున్నాం. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, సోలార్ విద్యుత్ ప్రయోజనాలను వివరి స్తున్నాం. కనీసం పది మంది వినియోగదారులను సోలార్ విద్యుత్ వైపు మళ్లించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి అవసరాల తరువాత మిగిలితే విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించి ఆదాయం పొందొచ్చు. దీనిపై ఒక కిలో వాట్‌కు రూ. 60 వేల వరకు ఖర్చు అయితే రాయితీ రూ. 30 వేలు అందుతుంది. రెండు కిలో వాట్‌లకు రూ. 1.20 లక్షలు ఖర్చు అయితే రూ. 60 వేలు రాయితీ లభిస్తుంది. మూడు కిలో వాట్లకు రూ. 1.80 లక్షలు ఖర్చు అయితే రూ. 78 వేల వరకు రాయితీగా పొందొచ్చు.

-వెంకటరమణ, ఏఈ, విద్యుత్ శాఖ







అంతర్జాతీయ అథ్లెటిక్స్‌లో సత్తా..

● మామడిపల్లి మహిళకు కాంస్యం

సాలూరు రూరల్, అక్టోబర్ 15 (ఆంధ్రజ్యోతి): మలేషియాలో జరుగుతున్న అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల్లో మామిడిపల్లి మహిళ కనకల పైడిరాజు కాంస్య పతకం సాధించినట్టు కోచ్ పొట్నూరు శ్రీరాములు మంగళవారం తెలిపారు. మలేషియా బుకిత్‌లో జలిల్ స్టేడియంలో ఈ నెల 10 నుంచి అంతర్జాతీయ 36వ మాస్టర్స్ అథ్లెటిక్ పోటీలు ప్రారంభమయ్యాయన్నారు. ఈ పోటీల్లో భారత్ నుంచి పాల్గొన్న ఆమె 800 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించినట్టు వెల్లడించారు. గతంలో శ్రీలంకలో జరిగిన అంతర్జాతీయ అథ్లెటిక్ పోటీల్లో రజత పతకం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆమె పతకం సాధించినట్టు తెలియడంతో మామిడిపల్లి వాసులు, స్నేహితులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన పైడిరాజు

పైడితల్లమ్మ సేవలో ఎమ్మెల్యేలు

శృంగవరపుకోట/బొబ్బిలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విజయనగరం శ్రీపైడితల్లమ్మను మంగళవారం శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి , బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన వేర్వేరుగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. సిరిమానోత్సవాన్ని తిలకించారు. మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటప్పలనాయుడు దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.

మాజీ ఎంపీపీ మృతికి సంతాపం

కొత్తవలస, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీపీ పొలమరశెట్టి రాజన్న భౌతిక కాయం వద్ద స్థానిక ఎమెల్యే కోళ్ల లలిత కుమారి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక వర్గ కార్యదర్శి కేబీఏ రాంప్రసాద్, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మంగళవారం నివాళులర్పించారు. ఎమ్మెల్యే లలిత కుమారి పార్టీ జెండాను రాజన్న పార్థివదేహంపై కప్పారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.

రేపు మహర్షి వాల్మీకి జయంతి

విజయనగరం కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉత్సవాలు నిర్వహిస్తామని జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి పెంటాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల ప్రతిభ

శృంగవరపుకోట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గోశాల విజయనగరం విభాగం నిర్వహించిన గోవిజ్ఞాన పరీక్షలో శృంగవరపు కోట సర్వేపల్లి పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారు. గంట్యాడ మండలం గోశాలలో నిర్వహించిన ఈ పరీక్షలో జూనియర్ విభాగంలో మండవల్లి హేమాంజలి ప్రథమ స్థానం, సీనియర్ విభాగంలో పాదం కావ్య ద్వితీయ స్థానం సాధించారు. దాసిక సాయి భార్గవి తృతీయ స్థానంలో నిలిచింది. ఈ విద్యార్థులను కరస్పాండెంట్ సీహెచ్ సన్యాసిరావు, ప్రిన్సిపాల్ పైడిరాజు, డైరెక్టర్లు వై.వెంకటరావు, విసుశీల అభినందించారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

కొత్తవలస, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కొత్తవలస జంక్షన్‌లోనున్న రైల్వే అండర్ బ్రిడ్జి కింద రైల్వే శాఖాధికారులు ప్రమాదాల నివారణ కోసం రెండు పుటాకార దర్పణాలను(అద్దాలు) ఏర్పాటు చేశారు. వీటి వల్ల రెండు వైపుల నుంచి వచ్చే వాహనాలు కనిపిస్తాయని.. ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు చెబుతున్నారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన అవసరం

బొబ్బిలి రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రంగరాయపురం ఎంపీయూపీ పాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎంపీడీఓ రవికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ (ఎస్‌బీఎం) సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

శృంగవరపుకోట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక దేవీబొమ్మ కూడలిలో మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టింది. మొత్తం 300 మంది సభ్యత్వాలు స్వీకరించినట్టు నియోజకవర్గ నాయకుడు డి.సూర్యారావు తెలిపారు.

సీపీఎం మహాసభ

బొబ్బిలి రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రంగరాయపురంలో మంగళవారం సీపీఎం కార్యదర్శి వుడమల ప్రసాద్ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. ఈ సభలో గ్రామంలో గల యోగిరెడ్డి వీధి సీసీ రోడ్లు తక్షణమే వేయాలని, గ్రోత్ సెంటర్ దగ్గరలో ఉన్న స్వామివారి చెరువుకు వెంగళరాయ కాలువ నుంచి సాగు నీరు పంపిణీ చేయాలని, బీసీ, ఎస్సీ కాలనీ శ్మశాన వాటికకు రోడ్డు వేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూషణం సాంబమూర్తి, సింహాచలం, మండల కార్యదర్శి ఎస్.గోపాల్ పాల్గొన్నారు.

అపార్‌తో ప్రయోజనం

రామభద్రపురం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవితవ్యానికి అపార్(ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమీ అకౌంట్ రిజిస్ట్రీ) గుర్తింపు కార్డు ఉపయోగపడుతుందని డీఈవో ప్రేమ్ కుమార్ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. అపార్‌తో పాటు తరగతుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఎంఆర్సీని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఒక్కో నెంబరు కేటాయిస్తున్నారని చెప్పారు. ముందుగా 9,10 తరగతుల విద్యార్థుల వివారలు నమోదు చేస్తున్నారని తెలిపారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

కోటలో తిలకించిన ప్రముఖులు .. పులివేషాలు, కత్తిసాముతో ఆకట్టుకున్న కళాకారులు



పులి వేషధారుల ప్రదర్శన

విజయనగరం(ఆంధ్రజ్యోతి)/విజయనగరం రూరల్/ క్రైం/కలెక్టరేట్/రింగురోడ్డు/టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పైడిమాంబ సిరిమానోత్సవాల్లో భాగంగా కోటలో మాన్సాస్ సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మాన్సాస్ కార్యాలయం వద్ద పులివేషాలు, కత్తిసాము ప్రదర్శనను కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీలు శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, శాసన సభ్యురాలు అదితి గజపతిరాజు, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అగ్నిమాపక శాఖ డీజీ మాదిరెడ్డి ప్రతాప్, ఆనందగజపతిరాజు సతీమణి సుధా గజపతిరాజు, కుమార్తె ఊర్మిళ గజపతిరాజులు తిలకించారు.



ప్రదర్శనలు తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

'స్వచ్ఛంద' సేవలు అభినందనీయం

పైడితల్లమ్మ సిరిమానోత్సవంలో స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసలు అందుకున్నాయి. రెండు రోజులుగా పట్టణంలోని ప్రతి వీధిలోనూ స్వచ్ఛంద సేవల నిర్వాహకులు సేవలందించారు. భక్తులు, చిన్నారులు, మహిళలకు భోజనాలు, పులిహోర, మజ్జిగ, మంచినీరు, బిస్కెట్లు అందిచారు. సిరిమాను సమయంలో బారికేడ్లలలో ఉన్న భక్తులకు ప్రత్యేకంగా మంచినీరు, శీతల పానీయాలు అందించటంతో సేదతీరారు. సుధారాణి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు ఎంపీజీ ఈశ్వరరావు, ఉపేంద్ర, శిరీష్ ఆధ్వర్యంలో సాయిరాం భక్తులు, ధనలక్ష్మీ జ్యూయలర్స్ నిర్వాహకులు, తదితరులు భక్తులకు తమ సేవలందించారు.

పారిశుధ్యంపై దృష్టి

ఊరేగింపు సమయంలో పారిశుధ్య కార్మికులు నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య పర్యవేక్షణలో సిరిమాను వెనుక ఉండి భక్తులు విసిరిన అరటి పండ్లు, పసుపు ,కుంకుమల పొట్లాలు, తదితర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు. అనంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మూడు రోజుల పాటు 330 మంది కార్మికులు, 3 షిఫ్ట్‌లలో సేవలందించారు. అలాగే వైద్య, విద్యుత్, ఆర్‌అండ్‌బీ అధికారులు తమ సేవలు అందించారు. ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ కాంతిమతి ఆధ్వరంలో సిబ్బంది బారికేడ్లు వేయించారు. వైద్య సిబ్బంది వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచితంగా ముందులు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందించారు.

ముగిసిన ఉత్సవాలు

జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయనగరం ఉత్సవాలు.. ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదేవత పైడిమాంబ సిరిమానోత్సవం విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడంలో కృషి చేసిన జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు, రెవెన్యూతో పాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, కలెక్టర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. 12 వేదికల్లో నిర్వహించిన సాంస్కృతిక, సాహిత్య వినోద కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వాన్ని జగన్ విమర్శించడం సిగ్గుచేటు



మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు కిమిడి కళావెంకటరావు, బేబీనాయన తదితరులు

బొబ్బిలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రజలతో ఛీత్కారానికి గురైన జగన్.. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బొబ్బిలి పట్టణంలోని టీడీపీ నేత అల్లాడ భాస్కరరావు నివాసంలో మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. మద్యం విధానంపై మాజీ సీఎం జగన్.. టీడీపీని విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. మద్యం వ్యాపారాన్ని మొత్తం జగన్ తన గుత్తగా చేసుకొని... నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు. బూమ్ బూమ్‌లాంటి రకాల మద్యాన్ని జనం మీదకు బలవంతంగా రుద్ది ... వారి అకాల మరణాలకు కారకులయ్యారని ఆరోపించారు. జగన్ ఇచ్చిన మద్యం తాగి... పిచ్చి వాళ్ల సంఖ్య పెరగడంతో కేజీహెచ్‌లో అదనంగా మెంటల్ వార్డును ఏర్పాటు చేయడం నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ హయాంలో నాణ్యమైన మద్యాన్ని తగిన ధరలకు అందిస్తామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు అత్యంత పారదర్శకంగా జరగడంతో వైసీపీ గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయిందని ఎద్దేవా చేశారు. రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. చంద్రబాబు అంటేనే అభివృద్ధికి, సంక్షేమానికి బ్రాండుమార్కు అని కొనియాడారు. ఆరు నెలలు లేదా ఏడాది వరకు ప్రభుత్వం పనితీరుపై వేచి చూడాలన్న ఇంగితం జగన్‌కు లేదన్నారు. చంద్రబాబు విజన్ 2020 సక్సెస్ అయిందని, నేడు 2047 విజన్‌తో పరుగులు తీయిస్తారన్నారు. వైసీపీ హయాంలో పంచాయితీలకు చిల్లిగవ్వ లేకుండా చేసిన ఘనత జగన్ మూట గట్టుకున్నారని... నేడు కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలకు రూ.1600 కోట్లు మంజూరు చేయడంతో సర్పంచ్‌లు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉచిత ఇసుక విధానానికి పక్కాగా నిబంధనలు తయారు చేస్తున్నందున కాస్త జాప్యం జరిగిందన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని.. వ్యక్తిగతంగా ఎవరిపైనా వ్యాఖ్యలు చేయబోమన్నారు. పోలవరం, భోగాపురం విమానాశ్రయం, మూలపేట, రామాయపట్నం పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బేబీనాయన, మున్సిపల్ టీడీపీ ఫ్లోర్‌లీడరు అల్లాడ భాస్కరరావు, రంభ చంద్రశేఖరరావు, వెన్నెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సతివాడలో మద్యం దుకాణం వద్దు



సతివాడలో నిరసన తెలుపుతున్న మహిళలు

నెల్లిమర్ల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): సతివాడ గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేస్తూ మహిళలు మంగళవారం ఆందోళన చేపట్టారు. గ్రామంలోని రెల్లిపేటలో మద్యం దుకాణం పెట్టడం వల్ల వందలాది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా మంజూరైన దుకాణం తమ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే సహించేదిలేదని మహిళలు స్పష్టం చేశారు. ఈ విషయమై ఇప్పటికే గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. అధికారులు స్పందించి రెల్లిపేటలో మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఐటీఐ ఉద్యోగుల నూతన కార్యవర్గం

బొబ్బిలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఐటీఐలో మంగళవారం ఏపీ గవర్నమెంట్ ఐటిఐ/డీఎల్‌టీసీల స్టాఫ్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా బి.అప్పలకొండ, ఉపాధ్యక్షులుగా కె.రాములప్పుడు, డి.శేఖర్, కార్యదర్శిగా టీవీ గిరి, జాయింట్ సెక్రటరీలుగా శ్రీనివాసరావు, పీవీ భాస్కర్, కోశాధికారిగా ఎ.రామినాయుడుతో పాటు యుగంధర్, ఝాన్సీరాణి, ధనలక్ష్మి, చిన్నారావు తదితరులను కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. బొబ్బిలి ఐటీఐ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షునిగా సీహెచ్ రాజు, కార్యదర్శిగా సీహెచ్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా వై.మోహన్, కోశాధికారిగా స్వర్ణలతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్‌జీఓ కార్యదర్శి బి.రామారావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకుడు కె.సత్యరాజు తదితరులు పాల్గొన్నారు

యోగా పోటీలకు ఎంపికలు

బొబ్బిలి రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పారాది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీడీ నల్ల వెంకటనాయుడు ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాలురు, బాలికల యోగా ఎంపికలు నిర్వహించారు. మొత్తం 80 విద్యార్థులు హాజరుకాగా... వీరిలో 20 మందిని ఎంపిక చేశారు. వీరు బుధవారం పార్వతీపురంలో జరిగే పోటీల్లో ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణరావు, శ్రీనిధి పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టీసీలు తీసుకుంటున్న సీబీఎం విద్యార్థులు

బొబ్బిలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి సీబీఎం బాలికల ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు టీసీలు తీసుకుంటున్నారు. పాతబొబ్బిలి గ్రామానికి చెందిన పది మంది 8, 9 తరగతుల విద్యార్థులు టీసీలు తీసుకొని వేరే స్కూలులో చేరేందుకు ఉపక్రమించారు. తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు హెచ్‌ఎం సునేత్రి మంగళవారం అడిగిన విద్యార్థులందరికీ టీసీలను అందజేశారు. సీబీఎం పాఠశాల విషయంలో ప్రజా సంఘాలు ఆందోళన చేయడంపై కరస్పాండెంట్ రత్నకుమార్ ఓ ప్రకటనలో వివరణ ఇచ్చారు. పట్టణానికి చెందిన పలువురు వ్యక్తులు స్కూలు ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. దీనిని తాము అడ్డుకున్నామని తెలిపారు. పేద, దళిత వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామంలో సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో గల భవంతిలో సీబీఎం పాఠశాలను నడిపిస్తామని ప్రకటించారు. సీబీఎం ఆస్తులను భూ బదలాయింపు పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసిన తూముల భాస్కరరావు, కార్తీక్‌లు మాట్లాడుతూ తాము ఆక్రమణలకు పాల్పడలేదని, నిబంధనలకు అనుగుణంగా కోమటిపల్లిలో తమ నాలుగెకరాల స్థలంలో గల భవంతిని అప్పగిస్తున్నామన్నారు.

చెవిలో పువ్వులతో నిరసన

సీబీఎం బాలికల ఉన్నత పాఠశాల అక్రమలావాదేవీలపై అధికార యంత్రాంగం నిర్లిప్తత చూపిస్తోందని ఆరోపిస్తూ మంగళవారం స్థానిక గాంధీ విగ్రహం ముందు ప్రజాసంఘాల నాయకులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ, సీపీఎం, ఎంఆర్‌పీఎస్, రైతు సంక్షేమ సంఘం, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. స్కూలును ఎత్తివేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, దీనిపై ఉద్యమాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, వారికి మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట అప్పన్న, పొట్నూరు శంకరరావు, కాగాన సునీల్ కుమార్, మునకాల శ్రీనివాస్, లక్ష్మనాయుడు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే పల్లెలకు వెలుగు



వేపాడ: శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే లలితకుమారి



డెంకాడ:శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగమాధవి



రేగిడి:ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్

వేపాడ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంతోనే పల్లెల్లో వెలుగు నిండుతుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. పాటూరు, వీలుపర్తి గ్రామాల్లో మంగళవారం పల్లెపండుగ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పాటూరులో రూ.30లక్షలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వీలుపర్తిలో నిర్మించిన సిమెంటు రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో రూ.39.24 లక్షలతో 399 కుటుంబాలకు ఉపాధి కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొట్యాడ రామలక్ష్మి, శానాపతి లీల, పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, కొట్యాడ రమణమూర్తి, జనసేన నియోజకవర్గ నాయకుడు ఒబ్బిన సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు సుంకరి అప్పారావు, జొన్నపల్లి సత్తిబాబు, శానాపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నిటినీ నెరవేరుస్తాం

డెంకాడ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని... దీనిలో భాగంగానే పల్లె పండుగ వారోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి తెలిపారు. సింగవరం, చొల్లంగిపేట, పోతియ్యపాలెం గ్రామాలలో సుమారు రూ.3 కోట్లతో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజుతో కలసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగమాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పల్లెనూ అభివృద్ధి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేయడమే కాకుండా పల్లెలను విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసి పల్లెల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారులు సమన్వయంతో చేస్తే అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించవచ్చని చెప్పారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కరరావు, పాణిరాజు, ఎంపీడీఓ భవాని, సింగవరం సర్పంచ్ పిట్ట అప్పారావు, తెలుగుదేశం, జనసేన నాయకులు పైల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే లక్ష్యం

రేగిడి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పల్లెల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ చెప్పారు. ఇందులో భాగంగా రాజాం నియోజకవర్గంలో రూ.40కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వీటితో గ్రామాల రూపురేఖలు మారుస్తున్నామని ఆయన వివరించారు. మండలంలోని రేగిడి ఆమదాలవలస, చిన్నశిర్లాం, పెద్దశిర్లాం గ్రామాల్లో పల్లెపండుగ- పంచాయతీ వారోత్సవాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. రేగిడిలో ఎస్టీలకు చిరకాల స్వప్నంగా ఉన్న డ్రైనేజీలు, సీసీ రోడ్డుతో పాటు, ఆమదాలవలస రూ.71లక్షల అంచనాతో బీటీ రోడ్డు పనులు, చిన్నిశిర్లాం, పెద్దశిర్లాంలో పలు అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీబ్యూ హేమసుందరరావు, ఎంపీడీవో శ్యామలా కుమారి, తహసీల్దార్ ఎల్లారావు, టీపీపీ మండల నాయకులు కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

పాల ధర పెంచాలి

లక్కవరపుకోట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి గట్టెక్కాలంటే వెంటనే పాల ధరను ప్రభుత్వం పెంచాలని జిల్లా వ్యవసాయ సంఘ కార్యదర్శి గాడి అప్పారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కల్లేపల్లి పాల ఉత్పత్తిదారులతో సమావేశం నిర్వహించారు. మార్కెట్‌లో పాల ధర ఆకాశాన్ని అంటుతున్నా రైతుకు మాత్రం గిట్టుబాటు ధర రాలేదని విచారం వ్యక్తం చేశారు. లీటరుకు రూ.10 పెంచితే రైతులకు గిట్టుబాటు అవుతుందని తెలిపారు. ఈ విషయంలో ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకో వాలని డిమాండ్ చేశారు.

పాఠశాలలో ఎంఈవో తనిఖీ

వేపాడ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖాధికారి బాలబాస్కరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆపార్ జనరేషన్ వేగవంతం చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వల్లి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పైడితల్లి పండగ


నెల్లిమర్ల: ఘటాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు


గరివిడి: కోదూరులో పైడితల్లిని దర్శించుకుంటున్న మహిళలు

నెల్లిమర్ల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): సారిపల్లిలో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో ఘటాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారి కిలారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

● గరివిడి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కోదూరు గ్రామ దేవత పైడితల్లమ్మ పండుగను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నుంచే ఆలయం వద్దకు మహిళలు పసుపు, కుంకుమలతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

డ్వాక్రా బజార్‌లో రూ.3 కోట్ల అమ్మకాలు


డ్వాక్రా బజారును సందర్శిస్తున్న పార్వతీపురం మన్యం కలెక్టర్

విజయనగరం టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పట్టణంలో ని మాన్సాస్ మైదానంలో ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజార్‌లో ఐదు రోజుల్లో అమ్మకాలు రూ.3 కోట్లు దాటాయి. దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన మహిళా స్వయం శక్తి సంఘాలు 254 స్టాల్స్ ఏర్పాటు చేశాయి. డ్వాక్రా బజార్ ప్రాంగణంలో మన సంస్కృతి, సంప్రదాయాలు అందరికీ చాటిచెప్పేలా రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ డ్వాక్రా బజారును పార్వతీపురం - మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాదరావు మంగళవారం పరిశీలించా రు. ఆయనతో పాటు నాబార్డు డీడీఎం నాగార్జున పాల్గొన్నారు..

ఈ-క్రాప్ తప్పనిసరి

గజపతినగరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రైతులు సాగు చేస్తున్న పంటలకు ఈ-క్రాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ ఏడీఏ కె.మహరాజన్ అన్నారు. మంగళవారం గంగచోళ్లపెం టలో సామాజిక తనిఖీలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈక్రాప్ నమోదు లేకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను రైతులు కోల్పోవలసి వస్తుందని చెప్పారు. ఏవో సీహెచ్ ధనలక్ష్మి, సర్పంచ్ బోని సంగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

గరివిడి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): తొండ్రంగి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిను లు ఈ నెల 18 నుంచి తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులో జరగనున్న జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో 9వ తరగతి చదువు తున్న హారిక, అండర్ 18 విభాగంలో 10వ తరగతి చదువుతున్న జాహ్నవి ఎంపిక య్యారు. వీరిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

కబడ్డీ పోటీల విజేతలకు అభినందన


విజేతలను అభినందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

గంట్యాడ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): నూజివీడులో జరిగిన 72వ అంతర్రాష్ట్ర స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీల్లో విజయనగరం జిల్లా జట్టు విజయం సాధించింది. ఈ జట్టు క్రీడాకారులను జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు మంగళవారం అభినందించారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకూ జరిగిన పోటీల్లో జిల్లాకు చెందిన మహిళా విభాగం ప్రథమ, పురుషుల విభాగం ద్వితీయ స్థానం సాధించాయి. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు అవనాపు విజయ్, కార్యదర్శి రంది నాగేశ్వరరావు, కోశాధికారి జగదీశ్వరరావు క్రీడాకారులను అభినందించారు.

పరుగు పోటీలకు ఎంపికైన విద్యార్థికి..

బొబ్బిలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెలలో ఢిల్లీలో జరగనున్న నేషనల్ మీట్ (పరుగు విభాగం)కు ఎంపికైన క్రీడాకారుడు శనపతి అశోక్‌ను జనసేన నేత పాలూరు బాబు అభినందించారు. స్థానిక జనసైనికుల నిలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. రామభద్రపురం మండలం ముచ్చెర్లవలస గ్రామానికి చెందిన అశోక్ 800, 1500 మీటర్ల పరుగు పందెంలో పలు పతకాలు సాధించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చీమల సతీష్, ఉత్తరావల్లి తిరుమల, బెల్లాన పోలారావు, ఉమ్మిరెడ్డి జగదీశ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తా

» కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

గరుగుబిల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం పరిధిలోని ప్రధాన సమస్యల పరిష్కానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకోడానికే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రజా దర్బార్‌లో అందించిన వినతులను సకాలంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే పార్వతీపురం నుంచి మండల కేంద్రానికి రాత్రి పూట బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని, గరుగుబిల్లి నుంచి బీవీ పురం, పెద్దూరు ఉద్దవోలు రహదారులను మెరుగుపర్చాలని వినతిపత్రాలు అందించారు. రహదారి సమస్యలు, గరుగుబిల్లిలో తాగునీటి సమస్యపై మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా సమస్యను సకాలంలో పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ గౌరీశంకరరావును ఆమె ఆదేశించారు.

సాగునీటికి రైతుల ఆవేదన

జంఝావతి ప్రాజెక్టు నుంచి పూర్తిస్థాయిలో సాగునీరందక పోవడంతో పంటలు ఎండుతున్నాయని ఎమ్మెల్యే వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి శివారు ప్రాంత రైతులకు సాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపడతామన్నారు. పార్టీ ప్రతినిధులు ఎ.మధుసూదనరావు, ద్వారపురెడ్డి సత్యనారాయణ, కె.భరత్‌కుమార్, అంబటి రాంబాబు, ఆర్.గోవిందరావు, పి.పూర్ణచంద్ర రావు, వై.శ్రీనివాసరావు, ఎం.సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మ్యూజియం ప్రారంభం


గిరిజన ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో

కురుపాం రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): నీలకంఠాపురం పంచాయతీ చింతమానుగూడలో గిరిజనులు ఏర్పాటు చేసిన మ్యూజియంను ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ మంగళవారం ప్రారంభించారు. గతంలో చింతమానుగూడలో స్వచ్ఛంద సేవకుడిగా పని చేసిన మానాపురానికి చెందిన ఆరిక కృష్ణారావు జ్ఞాపకార్థం మ్యూజియంను స్థానిక గిరిజనులు ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు నిత్యజీవితంలో వినియోగించే రకరకాలు వ్యవసాయ పనిముట్లు, వాయిద్య పరికరాలు, గృహోపకరణాలు వంట గది ఉపకరణాలు, చిరుధాన్యాలు, వనమూలికలు, అటవీ ఉత్పత్తులు ప్రదర్శించారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి


మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

బెలగాం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): రైతులకు ప్రాధాన్యం ఇచ్చి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల ని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటుదాసు ఆధ్వర్యంలో జిల్లా రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడారు. రైతు శ్రేయస్సును ప్రభుత్వాలు విస్మరించడం వల్ల వారు కష్టాలు ఎదుర్కొంటూ వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. రైతు సమస్యలపై చర్చించి పోరాడడానికి నవంబరు 10న జిల్లా రైతు సదస్సు నిర్వహిస్తామని, ప్రతి రైతూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి, నాయకులు రెడ్డి లక్ష్మం నాయుడు, గేదెల సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాము, రెడ్డి రమణమూర్తి, రెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇకపై ఎల్పీఎం వారీగా సమస్యలు స్వీకరిస్తాం

సాలూరు రూరల్, అక్టోబర్ 15 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యలను పరిష్కరించడానికి ఇకపై ఎల్‌పీఎం (ల్యాండ్ పోర్టల్ మ్యాప్) ఆధారంగా సమస్యలను స్వీకరిస్తామని సాలూరు తహసీల్దార్ ఎన్వీ రమణ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం దాగరవలసలో భూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో 27 గ్రామాల్లో రీ సర్వే జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారానికి వినతు లు స్వీకరణకు తామే గ్రామాలకు వెళ్తున్నామన్నారు. ఈ సదస్సులు వచ్చే నెల 30 వరకు నిర్వహించనున్నామన్నారు. దాగరవలస సదస్సులో 26 సమస్యలను రైతులకు అధికారులకు విన్నవించారు. అలాగే గురువునాయుడు పెద్దవలసలో జరిగిన సదస్సులో 36 స మస్యలను రైతులు విన్నవించారు. సర్పంచ్ ధర్మావతి,హెచ్‌డీటీ భాను ప్రసాద్, వీఆర్వో సతీష్‌కుమార్, టీడీపీ నేతలు ఆముజూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కామాక్షి ఆలయంలో నారాయణసేవ

సాలూరు రూరల్, అక్టోబర్ 15 (ఆంధ్రజ్యోతి): కామాక్షి ఆలయంలో శరన్నవ రాత్రి ము గింపు సందర్భంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలో వేలాది మందికి నారాయణ సేవ (అన్న ప్రసాదం) నిర్వహించారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించడానికి సాలూరు, పరిసర గ్రామాల నుంచి వేలాది మంది తరలివచ్చారు.

జీవో 114 అమలు చేయాలి

కురుపాం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్లులను రెగ్యులర్ చేయడానికి జీవో నెంబరు 114 అమలు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక ప్రభు త్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్‌లు ప్రభుత్వానికి వేడుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమకు రెగ్యులర్ చేసి న్యాయం చేయాలని అభ్య ర్థన చేసున్నట్లు తెలిపారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


బీటీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

సీతానగరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పల్లెల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని నిడగల్లు గ్రామం నుంచి జగన్నాధపురం రామాపురం వరకు రూ. 2 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు టీడీపీ నాయకులు తాతబాబు, శ్రీనివాసరావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

పాచిపెంట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరవుతున్న మండల స్థాయి అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ బడ్నాన ప్రమీల అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరవ్వకుండా కింది స్థాయి ఉద్యోగులను పంపించడం వల్ల సభ్యులకు అవసరమైన సమాచారం ఉండడం లేదని ఎంపీటీసీ సభ్యుడు దండి కొండలరావు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇంజినీరింగ్‌కు సంబంధించి డీఈఈ హాజరవ్వాలన్నారు. దీనిపై ఎంపీపీ ప్రమీల స్పందిస్తూ కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. మండల తహసీల్దార్ డి.రవి మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నామని, సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని, భూ రీసర్వేకు సంబంధించి లిఖిత పూర్వకంగా అందజేస్తే పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం పలు అంశాలపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు అధికారులు సభకు వివరణ ఇచ్చారు. జెడ్పీ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం, వైస్ ఎంపీపీ మీసాల నారాయణ, ఈవోపీఆర్‌డీ పసుమర్తి మల్లేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే డెంగ్యూ నివారణ


మురుగు నీటిని పరిశీలిస్తున్న జిల్లా సహాయ మలేరియా అధికారి

కురుపాం, అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్యంతోనే డెంగ్యూ వ్యాధిని అరికట్టగలమని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. కురుపాంలో ఇటీవల డెంగ్యూ వ్యాధికి గురైన వారిని మంగళవారం జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, జిల్లా మలేరియా కన్సల్టెంట్ రామచంద్ర సందర్శించి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. సూపర్ వైజర్ కె.రాధాకృష్ణ, ఎంటీఎస్ ఆదినారాయణ, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈక్రాప్‌లో తప్పుల సవరణకు చివరి అవకాశం

బలిజిపేట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈక్రాప్‌లో తప్పుల సవరణకు ఇదే చివరి అవకాశమని వ్యవసాయ అధికారి ఎం.శ్రావణ్‌కుమార్‌నాయుడు తెలిపారు. బర్లి రైతు సేవా కేంద్రం, రామాలయం వద్ద మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ క్రాప్ ముసాయిదా జాబితాను పరిశీలించిన అనంతరం ఈ పంట నమోదులో ఏమైనా చిన్న తప్పులు దొర్లితే సరిచేసుకోవడానికి ఇదే చివరి అవకాశం అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఈ-పంటలో నమోదైన పంటల వివరాలను విధిగా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలని, వివరాలను రైతులకు వినిపించాలనికార్యక్రమంలో వీఏఏ వి.చాందిని, సర్పంచ్ గులిపల్లి అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

అసిస్టెంట్ కుక్ పోస్టుకు 35 దరఖాస్తులు

వీరఘట్టం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్ట ణంలోని కేజీబీవీ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు 35 దరఖాస్తులు అందాయని ఎంఈవోలు గౌరునాయుడు, ఆనందరావు తెలిపారు. వివరాలను పార్వతీపురం డీఈవో కార్యాలయానికి అందిస్తామని చెప్పారు.

పోక్సో కేసు నమోదు

పార్వతీపురం రూరల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలో పోక్సో కేసు నమోదయ్యింది. ఈ విషయాన్ని పార్వతీపురం ఎస్‌ఐ దినకరన్ మంగళవారం స్థానిక విలేకర్లకు తెలిపారు. మండలంలోని ఓ గ్రామంలో ఒక బాలికపై అదే గ్రామానికి చెందిన కె.రాకేష్ అనే వ్యక్తి అత్యాచారం చేసినట్టు బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

సీతంపేట మద్యంషాపుపై ఫిర్యాదు

పాలకొండ/పార్వతీపురం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): సీతంపేటలోని మద్యం షాపు నెం.46పై జిల్లా ఎక్సైజ్, డీఆర్వో కార్యాలయాల్లో మంగళవారం ఫిర్యాదు అందింది. మన్యం జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన మద్యం షాపుల లాటరీలో షాపు నెం.46 (సీతంపేట) కొండగొర్రి అన్నపూర్ణ అనే మహిళకు దక్కింది. అయితే అన్నపూర్ణ సీతంపేట మండల వాసి కాదని, ఆమె గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పాలకొండలో వలంటీర్‌గా పనిచేశారని, ఓటర్ గుర్తింపు కార్డులో కూడా పాలకొండ పట్టణ వాసిగా నమోదై ఉందని మద్యం షాపు టెండర్లలో పాల్గొన్న పోటీదారుడు వలగెడ్డకు చెందిన హెచ్.ప్రసాద్ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం జరగని పక్షంలో న్యాయపోరాటం చేస్తామన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

సీతంపేట రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మహిళలకు రక్షణ కల్పించే చట్టాలపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని స్థానిక ఎస్‌ఐ అమ్మన్నారావు సూచించారు. మంగళవారం సీతంపేట ఏపీఆర్ బాలికల జూనియర్ కళాశాలలో పోక్సో, సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుపై మక్కువ పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ సంజీవ రావు, ప్రిన్సిపాల్ సూర్యకుమారి, వైస్ ప్రిన్సి పాల్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం

సాలూరు రూరల్, అక్టోబర్ 15 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలపై ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని ఆ యూనియన్ జిల్లా నేత సిద్ధాబత్తుల రామచంద్రరావు అన్నారు. ఆయన స్థానిక వైటీసీలో మంగళవారం జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి తెస్తుండడం సరికాదన్నారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు బలగ రాధ ఉన్నారు.

నీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు

సాలూరు రూరల్, అక్టోబర్ 15(ఆంధ్రజ్యోతి): సాలూరు మండలంలో పది చెరువులకు సంబంధించి జల యాజమాన్య సంఘ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సాలూరు తహసీల్దార్ ఎన్వీ రమణ మంగళవారం తెలిపారు. మీడియం ప్రాజెక్ట్‌కు సంబంధించి పది చెరువుల సంఘాల పరిధిలో పదేసి చొప్పున టీసీ మెంబర్లకు ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. పెద్దగెడ్డ ప్రాజెక్ట్ పరిధిలో 14 టీసీ మెంబర్లు ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

గుమ్మలక్ష్మీపురం తహసీల్దార్‌గా శేఖర్

గుమ్మలక్ష్మీపురం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): భామిని మండలం డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన శేఖర్ గుమ్మలక్ష్మీపురం డీటీగా సోమవారం బదిలీపై వచ్చారు. మంగళవారం ఆయనను పూర్తి స్థాయిలో తహసీల్దార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

15ఎకరాల చెరకు తోటలు దగ్ధం

» రూ.13.50 లక్షల పంట నష్టం


అగ్నిప్రమాదంలో కాలిపోయిన చెరకుతోట

రేగిడి, అక్టోబరు 15, (ఆంధ్రజ్యోతి): రేగిడి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో 15 ఎకరాల చెరకు తోటలు దగ్ధమయ్యాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్టు స్థానికులు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న రేగిడి విద్యుత్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. పాలకొండ అగ్నిమాపక సిబ్బంది సకాలంలో వచ్చి మంటలు అదుపుచేశారు. ఈ ఘటనలో 11 మంది రైతులకు చెందిన 15 ఎకరాల పంట కాలిపోయినట్టు పాలకొండ అగ్నిమాపక అధికారి సర్వేశ్వరరావు తెలిపారు. రేగిడి తహసీల్దార్ ఎల్లారావు, ఆర్ఐ రేవతి, వీఆర్వో సుశీల ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ.13.50లక్షల పంట నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు.

● ఈ అగ్ని ప్రమాద విషయాన్ని పలువురు గ్రామస్థులు ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ దృష్టికి తీసుకువెళ్లారు. మంగళవారం ఇక్కడకు వచ్చిన ఎమ్మెల్యేకు ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సమస్యను జిల్లా యంత్రాంగం, సుగర్స్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఇంటింటి కొళాయిల హామీ మర్చిపోవద్దు సార్

» ఎమ్మెల్యే కోండ్రుకు గుర్తుచేసిన ఆమదాలవలస మహిళలు

రేగిడి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): సార్.. ఎన్నికలవేళ ఇచ్చిన ఇంటింటి కొళాయిలు హామీ మర్చిపోవద్దంటూ ఆమదాలవలస మహిళలు రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహనరావుకు గుర్తుచేశారు. మంగళవారం ఆమదాలవలస పంచాయతీలో పల్లెపండగ కార్యక్రమానికి వచ్చిన ఆయనను స్థానిక మహిళలు కలిసి తమ గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను వివరించారు. ఇంటింటి కొళాయిల హామీని మర్చిపోవద్దు గుర్తుచేశారు. దీనిపై స్పందించిన ఆయన ఆమదాలవలస గ్రామంపై ప్రత్యేక దృష్టిసారించి రూ.71లక్షలతో బీటీ రోడ్డు, మరో రూ.30లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇంటింటి కొళాయిల హామీని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా గ్రామ దేవత ఉత్సవం


అమ్మవారి ఘటాన్ని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కోండ్రు

రాజాం/ రూరల్, అక్టోబరు 15, (ఆంధ్రజ్యోతి): రాజాం పట్టణంలో నెల రోజులుగా గ్రామదేవత బురదలపోలమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కాకర్లవీధి సమీపంలో బురదలపోలమ్మ వారి తిరువీధి ఘటాన్ని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ దర్శించుకున్నారు. అనంతరం కుమ్మరివీధిలోని ఘటాలయాన్ని సందర్శించి, పూజలు చేశారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోండ్రు జగదీష్, తదితరులు పాల్గొన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా టౌన్ సీఐ అశోక్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం తగదు

రేగిడి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): పాలకుల నిర్లక్ష్యం వల్లే ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని ఏపీ రైతు సంఘం ప్రతినిధులు ఆరోపించారు. ఈ ప్రాజెక్టుల పూర్తికి పోరాటమే శరణ్యమని, ఇందులో భాగంగా ఈనెల 22న అనకాపల్లిలో ఏర్పాటుచేస్తున్న రైతు ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం రేగిడి మండలం సంకిలిలో బ్రోచర్ విడుదల చేశారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, విజయనగరం జిల్లా అధ్యక్షుడు నారు జనార్ధనరావు, ఏపీ కౌలురైతుల సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు కిమిడి రామమూర్తి, సంఘనాయకులు పాల్గొన్నారు.

కలాంకు నివాళి

» ఘనంగా మాజీ రాష్ట్రపతి జయంతి

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. (ఆంధ్రజోతి బృందం)


రామభద్రపురం: నాయుడువలస ప్రాథమిక పాఠశాలలో..


చీపురుపల్లి: ప్రభుత్వ కళాశాల మైదానంలో..

ఆంధ్రజ్యోతి
మా అక్షరం - మీ ఆయుధం
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబర్లకు సంప్రదించగలరు.
ACM : 9985411514, విజయనగరం: 9985411533
పార్వతీపురం: 9985403005, సాలూరు: 9492900300

